**తేదీ: మే 15, 2017**

**ఆదాయ పన్ను బకాయిలు ముందస్తుగా భారతీయ రిజర్వ్ బ్యాంక్‌లోగాని లేదా అధికృత బ్యాంక్ శాఖల్లోగాని చెల్లించండి – జూన్ 2017**

ఆదాయ పన్ను బకాయిలు చెల్లించడానికి, రిజర్వ్ బ్యాంక్‌లో సాధ్యమయినంతమేరకు అదనపు కౌంటర్లు తెరిచినా, జూన్ నెల చివరిలో విపరీతమైన రద్దీ ఉంటోందని గమనించడం జరిగింది. దీనివల్ల జనం ఎంతో సమయం వరుసలో వేచి ఉండడం తప్పనిసరి అవుతోంది. ఈ అసౌకర్యాన్ని నివారించడంకోసం, పన్ను చెల్లించేవారు ఆఖరి నిమిషం వరకు వేచి ఉండకుండా, గడువు తేదీకి వీలయినంత ముందే ఆదాయ పన్ను చెల్లించాలని సూచన.

ఇంతేగాక, ముంబైలో ఈక్రింద సూచించిన, ఎంపికచేసిన అధికృత ప్రాతినిధ్య బ్యాంక్ శాఖలు **(Branches of Accredited Agency Banks),** ఆదాయ పన్ను బకాయిలు స్వీకరించడానికి అనుమతించబడ్డాయి. వీటిలో చాలా బ్యాంకులు, పన్నులు 'ఆన్‌లైన్‌లో' **(on-line)** చెల్లించడానికి సదుపాయం కల్పిస్తున్నాయి. పన్ను చెల్లించేవారు, వారి సౌకర్యంకోసం ఈ ఏర్పాట్లను వినియోగించుకోవచ్చు.

| | | |
|---|---|---|
| 1. అలహాబాద్ బ్యాంక్ | 9. దేనా బ్యాంక్ | 17. యూకో బ్యాంక్ **(UCO Bank)** |
| 2. అంధ్రా బ్యాంక్ | 10. ఐ డి బి ఐ బ్యాంక్ | 18. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| 3. బ్యాంక్ ఆఫ్ బరోడా | 11. ఇండియన్ బ్యాంక్ | 19. యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| 4. బ్యాంక్ ఆఫ్ ఇండియా | 12.ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ | 20. విజయా బ్యాంక్ |

| | | |
|---|---|---|
| 5. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర | 13. ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ | 21. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| 6. కెనరా బ్యాంక్ | 14. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ | 22. ఎచ్ డి ఎఫ్ సి బ్యాంక్ లిమిటెడ్ |
| 7. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 15. పంజాబ్ నేషనల్ బ్యాంక్ | 23. ఏక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ |
| 8. కార్పొరేషన్ బ్యాంక్ | 16. సిండికేట్ బ్యాంక్ | 24. ఐ సి ఐ సి ఐ బ్యాంక్ లిమిటెడ్ |

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2016-2017/3068**